


22న స్ట్రగుల్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ సంస్థలో పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యల పరిష్కారం, పరిరక్షణ కోసం ఈనెల 22న కడపలో ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలోని కార్మిక, ఉద్యోగులు, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరితో సమావేశం ఏర్పాటు చేయనున్నామని ట్రాన్స్‌కో నాయకులు జయచంద్ర, నూర్ బాషా పేర్కొన్నారు. గురువారం విద్యుత్తు ఎస్ఇ కార్యాలయం ఎదుట కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను హామీలు ఇచ్చి రెగ్యులర్ చేయలేదని చెప్పారు. అరియర్స్ చెల్లించలేదని, రెండు రకాల వేతనాలతో అన్యాయం చేస్తున్నారన్నారు. నైపుణ్యం గల వారికి స్కిల్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పైబడిన వారికి ఇంక్రిమెంట్ యదార్థంగా కొనసాగించాలని తెలిపారు.

మిల్లులకు బిల్లుల మోత



- సర్దుబాటు, ఎఫ్‌పిపిసిఎం పేరిట బాదుడు
- గత నెలతో పోలిస్తే బిల్లులు అధికం
- ప్రభుత్వంపై వ్యాపారుల్లో అసహనం

ప్రభుత్వం స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వ్యాపారులపైనా విద్యుత్ ఛార్జీలను బాదేసింది. సహజంగా వాణిజ్య ఛార్జీలు అధికమని ఆందోళన పడుతున్న సెక్షన్‌పై సర్దుబాటు, ఎఫ్‌పిపిఎల పేరిట భారాల మోత మోగించింది. నవంబర్‌లో ట్రూ అప్ భారాల్ని వేయగా, డిసెంబర్‌లో సర్దుబాటు, ఎఫ్‌పిపిఎల పేరుతో భారాల్ని అమాంతం పెంచింది. ఈ లెక్కన ఒక్కో వినియోగదారునికి కనిష్టంగా రూ.600 నుంచి రూ.2,000 వరకు భారం వేసింది. ఇటువంటి తరహా బాదుడే..బాదుడును చూసిన వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, చిన్నపాటి హోటళ్ల మొదలగు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌పై అదనపు ఛార్జీలు వేయడం గగ్గోలు రేగుతోంది. ఇటీవలి కాలంలో ఎదురైన కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యాపారాలు ఆశాజనకంగా లేని పరిస్థితి తెలిసిందే. ఇటువంటి పరిస్థితి చాలదన్నట్లు అదనపు భారాలు వేయడం మూలుతున్న నక్క మీద తాటికాయ పడ్డట్లుగా ఉందని స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రూ.600 అదనపు బారం

కడప నగరంలో ఐటిఐ సర్కిల్‌లోని ఓ చిరుతిండి వ్యాపారి బిల్లును చూస్తే గుండె గుబేల్ మంటోంది. ఒక్క డిసెంబర్‌లోనే రూ.600 అదనపు భారం పడింది. సర్వీస్ నెంబర్ 2112701080782 నెంబర్ కలిగిన కనెక్షన్ ఉంది. డిసెంబర్ మూడవ తేదీ నాటికి 635 యూనిట్లు వినియోగించారు. బిల్లును చూస్తే రూ.7,213 వచ్చింది. నవంబర్‌లో రూ.6,600 మాత్రమే బిల్లు వచ్చింది. దీనికి సంబంధించి రూ.5,752 ఎనర్జీ ఛార్జీ, రూ.375 ఫిక్స్‌డ్ ఛార్జి, రూ.45 కస్టమర్ ఛార్జీ, రూ.635 ఎలక్ట్రిసిటీడ్యూటీ, రూ.20 ఎఫ్‌పి పిసిఎ, రూ.225 ఎఫ్‌పిపిసిఎ, రూ.150 సర్‌ఛార్జి పేరుతో అదనపు మోత మోగించారు. ఇందులో అత్యధికంగా ఎనర్జీ ఛార్జిని మినహా యిస్తే ఎఫ్‌పిసిఎ, ఫిక్స్‌డ్, సర్‌ఛార్జిలే రూ.1,000 వరకు అధికంగా ఉండడం ఆందోళన కలిగించింది.

కడప నగరం పరిధిలోని బిల్డప్ సర్కిల్ ఏరియాకు చెందిన రైస్‌మిల్లు బిల్లును పరిశీలిస్తే డిసెంబర్ మాసానికి 84 యూనిట్లకు రూ.1146 వచ్చింది. నవంబర్‌లో రూ.1000 మాత్రమే బిల్లు వచ్చింది. ఈలెక్కన సుమారు రూ.100 అదనపు భారం చెల్లించాల్సి ఉంది. ఇందులో రూ.530 ఎనర్జీఛార్జి, రూ.225 ఫిక్స్‌డ్‌ఛార్జి, రూ.40 కస్టమర్ ఛార్జి, రూ.84 ఎలక్ట్రిసిటీ ఛార్జి, రూ.82 ఎఫ్‌పిపిసిఎ, రూ. 33 ఎఫ్‌పిపిసిఎ, రూ.150 సర్‌ఛార్జిలే అధికంగా ఉండడం గమనార్హం.

ఫ్రిజ్‌ల వినియోగాన్ని తగ్గించాం



ఫ్రిజ్ వినియోగాన్ని తగ్గించాం. అయినప్పటికీ ఇంతగా ఛార్జీలు పెరిగితే ఎలా, వేసవిలో ఎంతగా పెరుగుతాయో భయంగా ఉంది. నవంబర్‌లో రూ.1061 చెల్లిస్తే డిసెంబర్‌లో రూ.1146 చెల్లించాల్సి వచ్చింది.

- ఇక్బాల్, రైస్ మిల్లు వ్యాపారి, కడప.

అదనపు ఛార్జీలను తగ్గించాలి



ప్రభుత్వం అదనపు ఛార్జీల పెంచడం ద్వారా భారాన్ని మోపింది. నవంబర్‌తో పోలిస్తే రూ.రెండు వందల నుంచి మూడు వందల వరకు పెరిగితే బిల్లులను చెల్లించడం కష్టంగా ఉంటోంది.

- నితేష్, ఆయిల్‌మిల్ యజమాని, నాగరాజుపేట, కడప.

అదనపు బిల్లులు భారమే



ప్రభుత్వం పెంచిన అదనపు బిల్లులను తగ్గించాలి. అరకొర వ్యాపారాలతో నెట్టుకొస్తున్న తమపై ఉరిమే పిడుగులా అదనపు భారం పడుతోంది. నవంబర్, డిసెంబర్‌కు వ్యత్యాసం రూ.2000పైగా పడుతోంది.

- ఎస్.రహమ్మతుల్లా, బోడెద్దులపల్లి, చింతకొమ్మదిన్నె.

ముసురు వర్షాలతో
వరి రైతులు విలవిల

తడిసిన ధాన్యం
పంటను కాపాడుకోవడానికి అవస్థలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం నూర్పిడి దశకు చేరుకుంది. ఈ సమయంలోనే తుపాన్ కారణంగా వర్షాలు కురుస్తున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అంది వచ్చిన సమయంలో వర్షాలు రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొంతమంది రైతులు కళ్ళ ఎదుటే వరి పంట నేలకొరుగుతుంటే వాటిని వర్షంలోనే నిలబెట్టుకునే ప్రయత్నాలు చేపడుతున్నారు. మరి కొంతమంది నూర్పిడి చేపట్టిన దాన్యం తడవకుండా టార్పలిన్ పట్టలను కప్పుకుంటూ, వర్షం ఆగినప్పుడు వాటిని తిరిగి ఆరబెట్టుకుంటునాక్నరు. మండల పరిధిలో ఖరీఫ్ సీజన్ లో కుందూ,పెన్నా, కెసి కాలువ ఆధారంగా 12వేల ఎకరాలకు పైగా వరి పంటను రైతులు సాగు చేపట్టారు. ఇప్పటికే 3వేల ఎకరాలలో పంట నూర్పిడి పూర్తయింది. మిగిలిన పంట అంతా నూర్పిడి దశలో ఉంది. నాలుగు రోజులుగా తుపాన్ ప్రభావంతో వర్షం కురుస్తున్నందున పంట బాగా తడిచి నేలకొరుగుతుంది. శుక్రవారం, శనివారాల్లో అధిక వర్షం నమోదు అవుతుందని అధికారులు సూచిస్తున్నారు. వరి నూర్పిడి పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. అల్లాడుపల్లె వద్ద స్థానిక పిహెచ్‌సి వద్ద, రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ రైతులు అవస్థలు పడుతున్నారు.



చాపాడు : వరి ధాన్యాన్ని టార్పలిన్ పట్టలు కప్పి ఉంచిన రైతులు

వేంపల్లె : తుపాను ప్రభావంతో కురుస్తున్న జడి వానతో రైతులు విలవిల లాడితున్నారు. వరి పంటను నూర్పిడి చేసి రోడ్లపై వరి ధ్యానాన్ని ఆరబెట్టారు. ఒక్క సారిగా తుపాను ప్రభావంతో జడివాన కురిసింది. దీంతో రోడ్లపై అరబెట్టిన ధ్యానాన్ని కాపాడు కొనేందుకు ప్లాస్టిక్ పట్టాలు కంపేందుకు రైతులు వెంపర్లాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. చేతికి వచ్చిన వరి ధాన్యం వర్షాల కారణంగా దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. పంట దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ వర్షాల కారణంగా పంట చేతికి వచ్చే పరిస్థితి కూడా లేకుండా పోతుందని చెప్పారు. వర్షం విడవకుండా కురిస్తే రోడ్లపై అరబెట్టిన వరి ధాన్యానికి మొసులు వచ్చే పరిస్థితి నెలకొందని పలువురు వరి అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు వరి ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు.

ఎవరికీ పట్టని మహావీర్ మ్యూజియం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఘన చరిత్ర కలిగిన మహావీర్ మ్యూజియం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూలన పడిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. గురువారం మహావీర్ మ్యూజియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కడపలో 1982లో స్థాపించిన భగవాన్ మహావీర్ ప్రభుత్వ ప్రదర్శన శాల ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోకుండా శిథిలావస్థకు చేరిందని అన్నారు. రేపటి తరం విద్యార్థులకు చరిత్ర ఆనవాళ్లు తెలియాలంటే మ్యూజియాలు చాలా అవసరం అన్నారు. మహావీర్ మ్యూజియంలో నాటి చరిత్ర ఆనవాళ్లు అయిన పురాతన శిలలు, నాణ్యాలు, ఖడ్గాలు వంటివి ఉన్నాయని తెలిపారు. మహావీర్ మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరిందని వర్షం వస్తే ఉరుస్తూ దారుణమైన స్థితిలో ఉందని వాపోయారు. కడపలో ఒక మ్యూజియం ఉందని ఎవ్వరికీ తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైల్వే స్టేషన్ దారిలో ముఖ ద్వారం ఉండేది, కానీ కొత్త కలెక్టరేట్ కట్టే సందర్భంలో కాంపౌండ్ వాల్ రావడంలో మ్యూజియం మూలకు చేరిందన్నారు. అక్కడ చెత్తా, చెదరంలో కళావిహీనంగా ఉందన్నారు. మ్యూజియాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఇదే రీతిలో మైలవరంలో మ్యూజియం శిథిలావస్థకు చేరి మూత పడిందని చెప్పారు. ఇప్పుడు కడప మహావీర్ మ్యూజియం కూడా మూత పడే స్థితిలో ఉందని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు వద్దకు వెళ్లి మ్యూజియం సందర్శనకు విద్యార్థులను తీసుకొచ్చి చరిత్రను వివరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వానికి మ్యూజియం అభివృద్ధి కోసం ప్రతి పాదనలు పంపినా స్పందన లేదని కనీసం ఈ ప్రభుత్వమైనా స్పందించి ఘనమైన చరిత్ర కల్గిన అటు మైలవరం, ఇటు కడప మహావీర్ మ్యూజియాలకు నిధులు కేటాయించి చరిత్రను కాపాడాలని కోకారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ నగర కమిటీ సభ్యులు వంశీ పాల్గొన్నారు.

యువత తెలుగుపై మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విదేశీయుడైనా తెలుగును అభిమానించే మనవారు కూడా చేయలేని గొప్ప కృషి చేసిన సి.పి.బ్రౌన్ స్ఫూర్తితో యువత తెలుగుభాషపై మక్కువ పెంచుకొని భావితరాలకు అందించాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 141వ వర్ధంతి సభను గురువారం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విసి అతిథులతో కలసి సి.పి.బ్రౌన్ చిత్రపటానికి అతిథులతో కలసి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దంలో సి.పి.బ్రౌన్ అంత గొప్పగా పరిశ్రమించకుంటే తెలుగుభాషా సాహిత్యాలు అధోగతి పాలయి ఉండేవన్నారు. ఆయన తెలుగుభాషకు అమరసింహుడన్నారు. తెలుగు పుస్తకం గొప్పతనాన్ని విదేశీయులకు చాటిచెప్పాడని, ఇవాళ తెలుగు భాషా సాహిత్యాలు ఇంతగా వెలుగొందడానికి కారణభూతుడు సి.పి.బ్రౌన్ అని అన్నారు. . సభాధ్యక్షులు, యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ తండ్రి డేవిడ్ బ్రౌన్ బహుభాషావేత్త అని, ఆయన ప్రభావంతోనే సి.పి.బ్రౌన్ గ్రీకు, లాటిన్, ఫ్రెంచి, సంస్కృతం మొదలైన భాషలెన్నో నేర్చుకున్నారన్నారు. అనేక నిఘంటువులు రచించారన్నారు. గౌరవ అతిథి, యోగివేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ తొలిసారి కడపకు కలెక్టర్‌కు సహాయకులుగా వచ్చినప్పుడు అప్పటి కలెక్టర్ హన్‌బరీ తెలుగులో చక్కగా మాట్లాడుతున్న తీరును చూసి ప్రభావితుడైన తక్కువ కాలంలోనే తెలుగుపై పట్టు సాధించారన్నారు. బ్రౌన్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠన పోటీ లలో విజేతలైన విద్యార్థులకు ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అతిథులతో కలసి బహు మతులు ప్రదానం చేశారు. ప్రధాన వక్తను, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, కె.రాజారెడ్డి, వరలక్ష్మిలను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి. పార్వతి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి సభాసమన్వయం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, ఆచార్య పి.రమా దేవి, ఆచార్య ఎం. ఎం.వినోదిని, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, గ్రంథాలయ సహా యకులు ఎన్. రమే శ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది, భూపతి రాయల్, శ్యామసుందర్ రెడ్డి, విజయ్, కరీముల్లా, రమణమూర్తి, బాలవికాస్, కె.ఎస్.ఆర్, విద్యామందిర్ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిపి బ్రౌన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విసి, అధ్యాపకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ మనోహర్

జర్మనీలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం కడపలోని బుడ్డా యపల్లె, కడపలోని శారదా నర్సింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. మనోహర్ మాట్లాడుతూ నర్సుల కోసం అందుబాటులో ఉన్న అనేక విదేశీ ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. జర్మన్ భాషా శిక్షణ, నర్సింగ్ నిపుణుల కోసం ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించిన స్కిల్ ఇంటర్నేషనల్ కార్యక్రమాల గురించి వివరిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపున్యాభివ్రుద్ధి సంస్థ, ఓంకాప్ ద్వారా జి.ఎన్.ఎం, బి.ఎస్.సి నర్సింగ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు జర్మన్ భాషలో శిక్షణనిచ్చి అక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. జిఎన్ఎం, బిఎస్‌సి నర్సింగ్ పూర్తి చేసి 35 సంవతరాల లోపు వారికి 6 నెలల పాటు శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. జర్మన్ భాషను ఎ1, ఎ2, బి1, బి2 స్థాయిలలో నేర్పిస్తారని స్పష్టం చేశారు. ఈ శిక్షణ గ్రాడ్యుయేట్‌లను ప్రపంచ ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుతుందని భావిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి డి. సురేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఎన్.రామమోహన్ రెడ్డి, శారద కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ భాను ప్రియ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ కౌన్సిలర్ మోహిద్దీన్ మృతి



ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ కమిషన్ మాజీ సభ్యులు ఎస్.మొహిద్దీన్ అనారోగ్యంతో మృతి చెందారు. 1981 నుంచి ఏకతాటిగా మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక వుతూ వచ్చారు. కడప ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వారిలో చిరస్థాయిగా నిలిచిపోయారు. తండ్రి మస్తాన్ సాహెబ్ కూడా పలుమార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు.

జర్నలిస్టులపై దాడి హేయం

ప్రజాశక్తి - కడప అర్బన్ : సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడికి నిరసనగా గురువారం జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. ప్రెస్‌క్లబ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా తెలియజేశారు. ఆందోళనకు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, బిఎస్‌పి జిల్లా నాయకులు గుర్రప్ప జనసేన నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త కవరేజ్‌కి వెళ్లిన టివి9 జర్నలిస్ట్‌పై నటుడు మోహన్ బాబు చేసిన దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై దాడి చేయడం సబబు కాదని హితవు పలికారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



నిరసనకు సంఘీభావం తెలియజేస్తున్న నాయకులు



అదనపు కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

అదనపు కార్మికులకు
పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

అదనపు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు (సిఐటియు అనుబంధ సంఘం) కడప మున్సిపల్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపాల్, రవి మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేస్తామని పేర్కొన్నారు. స్పందించిన అధికారి అదనపు కార్మికుల వేతనాలు వీలైనంత త్వరగా ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రకాష్, సుంకర కిరణ్, అడిషనల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన ఉద్యోగులు

ప్రజాశక్తి - కడప : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ - 2047 విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి వివిధ శాఖలకు చెందిన ప్రతినిధులు విజయవాడకు తరలి వెళ్లారు. గురువారం మధ్యాహ్నం కడప కలెక్టరేట్ వద్ద వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులతో బయలుదేరిన బస్సులను జెసి అదితి సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాటాడుతూ ముఖ్యమంత్రి తలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లా నుంచి 9 బస్సుల్లో వివిధ రంగాలకు చెందిన సుమారు 340 మంది ప్రతినిధులను పంపిస్తున్నామన్నారు. వీరితో పాటు ఆయా రంగాల్లో ప్రముఖులు, నిపుణులను కూడా ఇతర వాహనాల్లో రాజధానికి వెళ్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ ఆనంద్ నాయక్, పర్యాటక శాఖ అధికారి సురేష్, పరిశ్రమల శాఖ జిఎం చంద్ బాషా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, కలెక్టరేట్ ఎఒ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

21, 23వ తేదీల్లో డిగ్రీ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : పలు కారణాలరీత్యా వాయిదా పడిన యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల సెమిస్టర్‌ల పరీక్షల కోసం కొత్త తేదీలను వైవీయూ సిఇ ఆచార్య కె.కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2 న జరగాల్సిన పరీక్షలు ఇదేనెల 23న నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 3న జరగాల్సిన పరీక్ష 21న ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు సంబంధిత తేదీలలో పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి - కడప : జీవో నంబర్ 145 ను తక్షణం ఉపసంహరించుకోవాలని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు డిమాండ్ చేశారు. కడప నుండి తిరుపతికి ఫాస్ట్ ట్రాక్ కోర్టును బదిలీ చేయడాన్ని నిరసిస్తూ కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కడప జిల్లా కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. వర్షం కురుస్తున్న న్యాయవాదులు తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని కోరుతూ దీక్షలు కొనసాగించారు.

మండలాభివృద్ధికి పాటుపడుదాం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మండలాభివృద్ధి పార్టీలకు అతీతంగా అందరం కృషి చేద్దామని ఎంపిడిఒ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 10:30 గంటలకు ఒంటిమిట్ట మండల ప్రజాపరిషత్తు సభా భవనంలో మండల అధ్యక్షురాలు అక్కిశెట్టి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు మండలాభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. అనంతరం అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు చేసిన, చేపట్టబోయే అభివృద్ధి పనులు వివరించాలని ఆదేశించారు. మొదటగా ఉపాధి హామీ ఎపిఎం అశోక్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో 716 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని అందులో 7000 168 సభ్యులున్నారని, వారందరికీ రూ. 20.5 కోట్లు రుణాలు అందజేశామని వివరించారు. 2025లో కొత్త స్కీములు వస్తున్నాయని అందులో పసుపు కుంకుమ కింద వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నామని చెప్పారు. ఎంఒ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా మండలంలో గోకులాలు నిర్మిస్తున్నామని, మండలంలో అన్ని పంచాయతీలలో సిసి రోడ్లు అభివృద్ధి పనులకు నివేదికలు పంపించామని తెలిపారు. ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ ఈ సీజన్‌లో విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా వచ్చే ప్రమాదముందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే హెల్త్ సెంటర్‌కు వెళ్ల వైద్యం చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో ఉద్యాన పంటల కింద పసుపు 407ఎకరాలు, అరటి 280, ఎకరాలు నిమ్మ 167ఎకరాలు, బొప్పాయి 35 ఎకరాలు ఉన్నట్లు తెలియజేశారు. అలాగే అన్ని శాఖలు సంబంధించిన అధికారులు అభివృద్ధి పనులు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పచ్‌లు సంబంధితాధికారులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- వెల్లూరు

పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడూ పశు వైద్యులను సంప్రదించాలని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తప్పెట్ల పశు గణాభివృద్ధి, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత పశు గర్భకోశ చికిత్స కేంద్రాన్ని టిడిపి నాయకులు గడికోట సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. పశువుల్లో ఎదకు రాని, తిరగ కట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గొంతు వాపు నివారణ టీకాలు, దూడలకు నట్టల నివారణ మందులు , పశువులకు గాలికుంట్ల వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని, రైతులు వాటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో కమలాపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఉత్తయ్య, పశు వైద్యులు డాక్టర్ శివరామిరెడ్డి, డాక్టర్ మారుతి ప్రతాపరెడ్డి ,డాక్టర్ శ్రీహరి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పాడిరైతులు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : డిపిఒ

ప్రజాశక్తి - చెన్నూరు

ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డిపిఒ రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం చెన్నూరులో, అధికారులు, సర్పంచులు, సచివాలయం సిబ్బందికి గురువారం రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలో తయారు చేసుకొని అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని రెండింటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె అన్నారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు, ఇఒపిఆర్‌డి ఆర్ సురేష్ బాబు, ఎపిఎం శైలజ, ఎపిఎ వెంకటేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఉమామహేశ్వర్, సర్పంచులు ఉమ్మడి సుదర్శన్ రెడ్డి, తుంగ చంద్ర యాదవ్, వెంకటసుబ్బయ్య అధికారులు పాల్గొన్నారు

రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

పరిశ్రమల స్థాపనకు కృషి

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్



మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిన ఆంధ్ర రాష్ట్రం, చంద్రబాబు ఆరు నెలల పాలనలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 16 వేల డిఎస్‌సి ఉద్యోగాల భర్తీకి చంద్రబాబు సంతకాలు చేశారని పేర్కొ న్నారు. వైసిపి ఒక్క ఉద్యోగం భర్తీ చేయక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తుందని తెలిపారు. పెన్షన్ రూ. 4000 ఇవ్వడం దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. పేదలకు రూ.5 కే కడుపు నింపే అన్నా క్యాంటీన్లు తెరిచిందన్నారు. వైసిపి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అసెంబ్లీలో పెట్టి రద్దు చేశారని పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించి, ఉచిత ఇసుక విధానం అమలు చేశామని చెప్పారు. రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి, మద్యం ధరలు పెంచి ప్రజల ఆరోగ్యాలను, ఆర్థిక మూలాలను వైసిపి ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. బ్రాండెడ్ మద్యం తెచ్చి, ధరలు తగ్గించింది కూటమి ప్రభుత్వం అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు రూ.4.65 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని చెప్పారు. వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, పోలవరం పూర్తికి, అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల చేయడంతో పాటు రాయలసీమకు నీటి కొరత లేకుండా శాశ్వత పరిష్కారం కాగలదన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ. 2,786 కోట్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ.2,137 కోట్ల ఖర్చుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి వైసిపి చేసింది ఏమీ లేదని, ఇసుక, మట్టి, ఎర్రచందనం మాఫియా చేసి, ప్రజా వ్యతిరేకత కూడగట్టుకుని అధికారం కోల్పోయి, ప్రభుత్వంపై ఆ పార్టీ నేతలు బురద జల్లుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతు వ్యతిరేక పాలన కొనసాగించి, అనది కారంలో రైతు సంక్షేమం అంటూ మొసలి కన్నీరు కారుస్తూ ధర్నాలు అనడం అస్యాస్పందంగా ఉందన్నారు.



మాట్లాడుతున్న టిడిపి మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి

రైతుల అర్జీలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - చాపాడు

రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని తహశీల్దార్ రమాకుమారి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మడూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. సమస్యలు ఉన్న రైతులు సమావేశాలకు వచ్చి అర్జీ ఇవ్వాలన్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సదస్సులో అర్జీలు ఇస్తే అవి పరిష్కారం అయ్యేవరకు అధికారులను అడిగే హక్కు రైతులకు ఉంటుందన్నారు. 12 అర్జీలు ప్రజలు నుంచి వచ్చాయి. కార్యక్రమంలో డిటి కృష్ణారెడ్డి, రీసర్వే డిటి నారాయణస్వామి, టిడిపి నాయకులు లోకేశ్వర్ రెడ్డి, ఆర్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, సర్వేయర్ లక్ష్మీ నారాయణ, విఆర్ఒలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మినీ గోకులాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం కింద మంజూరు చేస్తున్న మినీ గోకులాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎపిఒ జయభారతి సూచించారు. మండలంలోని గురజాలలో నిర్మించిన మినీ గోకులాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశాల మేరకు మినీ గోకులాలను నిర్మించుకోవాలన్నారు. పాడి రైతులకు మినీ గోకులాలను రైతులు 10 శాతం వాటా చెల్లిస్తే 90 శాతం ఉపాధి నిధులతో నిర్మించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 25 గోకులాలను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులురెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ భవాని, లబ్ధిదారుడు రామేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి నేటికి 6 నెలలు పూర్తయిందన్నారు. సూపర్‌సిక్స్ హామీలు సూపర్‌గా అట్టర్‌ఫ్లాప్ అయ్యాయాని విమర్శించారు. నిరుద్యోగభృతి హామీ అమలు కాలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ హామీ అమలు కావడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పాలనలో ఇంటికో పారిశ్రామిక వేత్త కాదు.. ఇంటికో తాగుబోతు తయారవుతున్నాడని తెలిపారు. ఉచిత ఇసుక విధానం ఉత్తుత్తిగా మారిందన్నారు. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.

సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు

ప్రజాశక్తి - వేంపల్లె

సిపి బ్రౌన్ ఆంగ్లేయుడయినప్పటికీ తెలుగు భాషోద్ధారకుడని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో గురువారం బ్రౌన్ 140వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ బ్రౌన్ దొర తెలుగు భాష నేర్చుకొని, తెలుగు నిఘంటువును రచించి, వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషకు ఎనలేని సేవ చేసి తెలుగు సూరీడుగా ప్రకాశించాడని కొనియాడారు. బ్రౌన్ దొర లేకపోయి ఉంటే అమూల్యమైన వేమన పద్యాలు మనకు లభించి ఉండేవి కావన్నారు. తెలుగు భాష అతి ప్రాచీన భాష అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, రాజా, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వినయ్, వెంకటేష్, మహబూబ్ బాషా, బాలం సుబ్బ రాయుడు, బద్రి, రమణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సహకారం ఉంటుంది

- జనసేన కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వృద్ధుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, వీరికి తాను సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని జనసేన పార్టీ కో- ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. స్థానిక గ్రేట్ ఆఫ్ హీవెన్ వృద్ధాశ్రమంలో టీమ్ ఎన్.ఎస్ఎన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాగార్జున పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో రాజకీయాల్లో ఉన్నామని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. తన క్లినిక్‌లో పేద వారికి ఎల్లప్పుడూ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, డి.గురివిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆదినారాయణ, కాటమ, టీమ్ ఎన్ఎస్ఎన్ సభ్యులు పాల్గొన్నారు.



వృద్ధులకు కేక్ తినిపిస్తున్న నల్లంశెట్టి నాగార్జున

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని వై. కొత్తపల్లి సమీపంలో గురువారం ఉదయం కారు, మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో కొక్కంటి రామ సుబ్బారెడ్డి (73) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. రాసుబ్బారెడ్డి తన టీవీఎస్ బైక్‌పై పొలం వద్దకు వెళుతుండగా ఎదురుగా బొలెరో వాహనం ఢీ కొట్టింది. మృతుడికి భార్య సుబ్బ లక్ష్మమ్మ, కుమారులు ఉన్నారు. రామ సుబ్బారెడ్డి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతి చెందిన రామసుబ్బారెడ్డి

తెగుళ్లతో రబీ రైతులు కుదేలు

మేఘావృతం, జల్లులతో పూత రాలుతుందని రైతుల్లో ఆందోళన



సాగులో ఉన్న శనగ పంట

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఈ ఏడాది కూడా రైతులకు కష్టకాలమే. మేఘాలు కమ్ముకోవడం, జల్లులు పడుతుండడంతో శనగ, ధనియా, నువ్వుల పంటలకు పూత రాలుతుందని రైతుల్లో ఆందోళన నెలకొంది. తెగులు సోకే అవకాశం ఉందని రైతన్నకు దిగులు పట్టుకుంది. తుఫాను కారణంగా కొద్దిపాటి వర్షం పడడం వల్ల పప్పు శనగ, నువ్వుల పైరును విపరీతమైన తెగుళ్ల వెంటాడుతున్నాయి. వాతావరణం ఇలా ఉంటే పలు రకాల మందులు పిచికారి చేసిన అదుపు కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎక్కువ వర్షం పడితే పొలాల్లో తేమ శాతం ఎక్కువై పైరు కుళ్లిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల, సింహాద్రిపురం మండలాల్లో అధికంగా శనగ పంటను సాగు చేశారు. వేముల మండలంలో నువ్వుల పంటను సాగు చేశారు. తొండూరు, పులివెందుల మండలాల్లో కొర్ర, జొన్న, కంది పంటలను సాగు చేశారు. రెండేళ్లుగా రబీ సీజన్‌లో రైతులు నష్టపోతున్నారు. ఈసారైనా ఆధునిక పదునైంది.. పంట బాగా వస్తుందన్న తరుణంలో వర్షాల వల్ల పంట చేతికి వస్తుందా, రాదా అనే అపనమ్మకం రైతుల్లో నెలకొంది. వాతావరణం ఇలాగే ఉంటే పంటలకు పూత పోయే అవకాశం ఉందని, దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు.



నువ్వుల పంట

పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్‌లే కీలకం



మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని ఎంపిడిఒ కృష్ణమూర్తి పేర్కొన్నారు. సింహాద్రిపురం ఎంపిడిఒ కార్యాలయం సభ భవనంలో గురువారం సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సర్పంచులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పద్మనాభరెడ్డి, వెలుగు ఏపీఎం మంజునాథ, కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులురెడ్డి, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడు : స్థానికరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు ఎంపిక చేసుకొని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిడిఒ వీరకిషోర్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్, ఎడ్యుకేషనల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటి ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో సర్పంచుల సహకారంతో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, అధికారులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఒ ముకుందారెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో గురువారం ముకుందారెడ్డి ఆధ్వర్యంలో స్థానికికరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్పంచులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు.

చక్రాయపేట : రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానికరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని సచివాలయ అన్నిశాఖల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు టివోటిలు విజయ్‌కుమార్ నాయక్, శ్రీహరి నాయుడు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ రామకృష్ణ, ఎంఇఒ-2 రవికుమార్, పిఆర్ ఎఇ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శంకర్ మూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి

భోజనశాలలో పరిశుభ్రత పాటించాలి



మెస్ సిబ్బందికి సూచనలిస్తున్న విసి విజయ్‌కుమార్

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్‌ఐటి క్యాంపస్ భోజనశాలల్లో (మెస్) పరిశుభ్రత పాటించాలని విసి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఇడుపులపాయ క్యాంపస్‌లో ఉన్న ఒంగోలు ట్రిపుల్‌ఐటిలో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు పత్రికల్లో వార్తలు రావడంతో గురువారం విసి సందర్శించారు. ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటి విద్యార్థుల మెస్‌లను అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. వంట చేసే ప్రాంతాల్లో కూడా తనిఖీలు చేసి వంట మాస్టర్‌లకు, సిబ్బందికి వైస్ ఛైర్మన్ విజయకుమార్ తగు సూచనలు ఇచ్చారు. వంటలు చేసే సమయంలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట గదులు, స్టోర్ రూంను పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. భోజనం ద్వారా ఎలాంటి ఘటనలు జరిగినా మెస్ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుం దన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రిపుల్‌ఐటిలో ఉన్న సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్, డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, బొజ్జా అనిల్ కుమార్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గొద్దు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగే పరిస్థితి నెలకొందని, అధికారులు అధికార పార్టీకి తలొగ్గవద్దని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి కోరారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఆయన ఆర్‌డిఒను కలిసి కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఏకపక్షంగా జరిగేలా చూస్తున్నారని తెలిపారు. గొడవలు లేకుండా ఎన్నికలు జరగాలన్నారు. నియోజకవర్గంలోని పెద్దముడియం, జమ్మలమడుగు, మైలవరం, మండలాల్లో ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం 14న జరుగనున్న నీటి సంఘాల ఎన్నికలకుగాను పోటీచేయు అభ్యర్థులకు నీటిపన్ను తీసుకొని, బకాయి లేదని సర్టిఫికేట్ (ఎన్‌ఓసి) ఇవ్వాలన్నారు. కొంతమంది విఆర్‌ఓలు ఇవ్వడం లేదన్నారు. అందుబాటులో కూడా ఉండడం లేదన్నారు. నీటి సంఘం ఎన్నికలకు సంబధించిన అన్ని డబ్ల్యూఏలకు టిసిల ప్రకారం అభ్యర్థులకు నీటిపన్ను సర్టిఫికేట్ ఇచ్చేవిధంగా విఆర్‌ఓలకు ఆదేశాలివ్వాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ ఆదిమూలపు సాయి మాట్లాడుతూ విఆర్‌ఓలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, హృషికేశవరెడ్డి, శివ గురివిరెడ్డి, విష్ణు, పోచిరెడ్డి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌డిఒతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

పశువైద్యశాలలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పశువైద్యశాల ఆవరణలో ఉన్న టాన్స్‌ఫార్మర్ నేలకు తక్కువ ఎత్తులో ఉంది. వైద్యం కోసం వచ్చే పశువులు అటువైపు వెళితే విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. గత నెలలో చికిత్స కోసం వచ్చిన మేకపోతు టాన్స్‌ఫార్మర్ తగిలి మృతి చెందింది. బాధిత రైతు ఆర్థికంగా నష్టపోయాడు. గతంలో కూడా పలు పశువులు విద్యుత్ షాక్‌కు గురైన సంఘటనలు ఉన్నాయి. పలు సందర్భాల్లో టాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచడం, వేరొక ప్రదేశంలో ఏర్పాటు చేయాలని విన్నవించినా ట్రాన్స్ కో అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. అలాగే సచివాలయం వెనుక వైపున ఉన్న టాన్స్‌ఫార్మర్ కూడా తక్కువ ఎత్తులో ఉంది. ఈ రెండు ట్రాన్స్‌ఫార్మర్లు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు సమీపంలో ఉన్నాయి. సచివాలయం మార్గాన కేతవరం గ్రామస్తులు ప్రయాణిస్తుంటారు. ఏదైనా పొరపాటు జరిగితే పెద్ద ప్రమాదం తప్పదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి టాన్స్‌ఫార్మర్లను ఎత్తున ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పశువైద్యశాల ఆవరణలో తక్కువ ఎత్తులో ఉన్న టాన్స్‌ఫార్మర్

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE CUM MACT, CHITTOOR.
M.V.O.P.No. 265 of 2019
Between:
M. Nagapadmaja and others ...Petitioners
And:
S. Narasimha Reddy and others ..Respondents
NOTICE TO 4 TO 6 RESPONDENTS
To
4.Lalith Sanjeeva Reddy
S/o late Settipalli Ravi Kumar,
5.Settipalli Rama Devi
W/o late Settipalli Ravi kumar,
6. Settipalli Saranya
D/o late Settipalli Ravi Kumar,
No.s 4 to 6 are residing at residing at D.No. 1-493, Smith Road, Nagarajapeta, Kadapa Town and Mandal,Kadapa District.
Please take notice that the above petition filed by the petitioners for compensation stands posted to **16-01-2025** for your appearance and to file your counters. You are therefore directed by the above said court to appear before the above said court on **16.01.2025 at 10-30 a.m.** and file your counters. Failing which the matter will be decided exparte.
By Order of the court
Sd/-C.SUDHAKAR GUPTA
Advocate for Petitioners,Chittoor

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE CUM MACT, CHITTOOR.
M.V.O.P.No. 04 of 2020
Between:
M. Nagapadmaja ....Petitioner
And:
S. Narasimha Reddy and others ..Respondents
NOTICE TO 4 TO 6 RESPONDENTS
To
4.Lalith Sanjeeva Reddy
S/o late Settipalli Ravi Kumar,
5. Settipalli Rama Devi
W/o late Settipalli Ravi kumar,
6. Settipalli Saranya
D/o late Settipalli Ravi Kumar,
No.s 4 to 6 are residing at residing at D.No. 1-493,Smith Road, Nagarajapeta, Kadapa Town and Mandal,Kadapa District.
Please take notice that the above petition filed by the petitioner for compensation stands posted to **16-01-2025** for your appearance and to file your counters. You are therefore directed by the above said court to appear before the above said court on **16.01.2025 at 10-30 a.m.** and file your counters. Failing which the matter will be decided exparte.
By Order of the court
Sd/-C.SUDHAKAR GUPTA
Advocate for Petitioner,Chittoor



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సాగునీటి ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

ప్రజాశక్తి - ఖాజీపేట

సాగునీటి ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం పగడ్బందీగా వ్యవహరించడం లేదని, ఆ ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నామని వైసిపి మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, అగ్రహార సహకార సంఘం మాజీ అధ్యక్షులు పివి రాఘవరెడ్డి తెలిపారు. ఆ మేరకు వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వానికి సాగునీటి ఎన్నికలు చిత్తశుద్ధిగా నిర్వహించాలన్న ఆలోచన ఏమాత్రం లేదన్నారు. రహస్య బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటనలు చేస్తున్నా, క్షేత్రస్థాయికి వచ్చేసరికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఓటర్ల జాబితాను ప్రతిపక్షాలకు ఇవ్వకుండా బ్యాలెట్ గుర్తుల ద్వారా కాకుండా నెంబర్ల ప్రకారం నిర్వహిస్తామని అధికారులు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతులంటే చిన్నచూపు చూస్తోందన్నారు. కార్యక్రమంలో కూనవారిపల్లె సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి, దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం కృష్ణారెడ్డి, బుజ్జి, శెట్టిపల్లి సిద్ధారెడ్డి, రావులపల్లె మధు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు నాయకుల కసరత్తు

- అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్(పిబిసి) ఆయకట్టు పరిధిలో ఐదు డిస్ట్రిబ్యూటరీలకు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎన్నికలు ఈనెల 14న నిర్వహించడానికి అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. మండలంలోని అంకాలమ్మ గూడూరు పరిధిలో 1,008 ఓట్లు, హిమకుంట్ల పరిధిలో 880, సింహాద్రిపురం పరిధిలో 883, కసునూరులో 949, బలపనూరులో 461 మంది ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు టిడిపి, వైసిపి నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందుల కావడం, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సొంత మండలం సింహాద్రిపురం కావడంతో మండలంలో ఎన్నికలు కీలకంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో తమ మద్దతుదారులను నిలబెట్టేందుకు నాయకులు కసరత్తు చేస్తున్నారు.

పండగలొస్తున్నాయి.. జీతాలు ఇవ్వండి..!

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పెద్ద పండగలు క్రిస్మస్, జనవరి ఫస్ట్ వస్తున్నాయని, జీతాలు త్వరగా ఇవ్వాలని మున్సిపల్ కార్మిక సంఘ (సిఐటియు అనుబంధం)కార్యదర్శి సాల్మన్ కోరారు. ఆ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు సాల్మన్ మున్సిపల్ కార్మికులు విన్నవించారు. కరోనాలో కార్మికులకు రెండు నెలల వేతనాలు మంజూరు చేయాలన్నారు. వారికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలన్నారు. మార్కెట్లో ముగ్గురు పనిచేస్తున్న వారికి ఆరు నెలల వేతనాలు, నగర దీపికలకు మూడు నెలల వేతనాలు త్వరగా మంజూరు చేయాలన్నారు. ఆప్కాస్‌లో మృతి చెందిన ముగ్గురి స్థానంలో ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ ఎనిమిది నెలల వేతనాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. కార్మికులకు పరికరాలు ఇవ్వాలన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలో మంజూరు చేస్తారని హామీ ఇచ్చారని సాల్మన్ తెలిపారు.

పంట కాలువలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మసాగర్‌కు సంబంధించి పంట కాలువలు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ కోరారు. మండల కేంద్రంలో గురువారం సిపిఎం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. సిపిఎం సీనియర్ నాయకులు బోలా శ్రీరాములు, హరి, కామ్రేడ్ రవణమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రహ్మసాగర్ తెలుగుగంగలో అంతర్భాగంగా నిర్మాణం ప్రారంభమై నేటికీ 39ఏళ్లు అన్నారు. ఇప్పటికీ కూడా బ్రహ్మసాగర్ చివరి ఆయకట్టు వరకు నీటి తడి పంట కాలవలు, పిల్ల కాలువలు పూర్తి చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రూ.1000 కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, మండల నాయకులు ఎస్.గోవింద్, గండి గురయ్య, గండి సునీల్‌కుమార్, అజయ్, సుబ్బమ్మ, పార్టీ శాఖ కార్యదర్శిలు, సభ్యులు పాల్గొన్నారు.

మీడియాపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా ఉందన్నారు. మీడియాకు సమస్యలను ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. ప్రశ్నలు అడిగే సందర్భంలో మోహన్‌బాబు విచక్షణ రహితంగా పెద్దరికాన్ని కోల్పోయి మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడడం ఖండిస్తున్నామన్నారు.

- సినీనటుడు మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలను మీడియా ద్వారా కవరేజ్ చేయడానికి వెళ్లిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయ డం దారుణమని సిపిఎం పట్టణ కార్యదర్శి జి ఏసుదాస్ ఖండించారు. గురువారం ఎన్జీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎ.వినయ్ కుమార్, డి.విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జి.ఏసుదాసు

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA
E.P.No. 254/ 2022
O.S.No. 370 /2021
Vennapusa Narayana Muni Reddy, S/o V. Dasaratha Rami Reddy, R/at D.No.2/57, Patha Kadapa, Kadapa City. **...Petitioner/D.Hr.**
Vs
Shaik Afzal Basha, S/o Late M.D. Haim, D.No. 9/1061, Agadi Street, Kadapa City.
...Respondent/J.Dr.
నోటీసు
పై దావాలో వాది, ప్రతివాది అయిన మీ పై డిక్రీ అమౌంట్ వసూలు కోరుచు పైన కనపరిచిన కోర్టులో E.P. షెడ్యూల్ ప్రాపర్టీ జప్తు కాను E.P. దాఖలు చేసి ఉన్నాడు. సదరు E.P. ప్రతివాది అయిన నీ హాజరు కొరకు 26/12/2024 ఉదయం 10:30 వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు పై కన పరిచిన కోర్టులో సదరు తేదీన హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.
SCHEDULE
Kadapa District, Kadapa Sub-District, Kadapa Town, Kadapa Municipal area, 7th ward, Simhadripanthulu Veedhi, D.No.7/103 of house on eastern side of the Nallapenkula Haveli, Mangalore Tiled Vasara House present Municipal New D.No.7/704 of Mangalore Tiled Vasara House in S.No. 30/2B/1A1 of Kadapa Town Village fields, with following boundaries:-
East- House of S. Basheer (gold smith), West- Joint wall and house bearing D.No.7/705 of Azahar, North-House of Akbar, South-Vacant site in the same door number house sold by the executant to Vazeer-A-Azam.
Total an extent of Ac.42.33 Sq Yards.
//కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు//
జి. జ్ఞాన ప్రసాద్
అడ్వకేట్, కడప